www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 30 సెప్టెంబర్ 2023
5
చిత్తూరు



2001లో తిరుపతిలో శాస్త్రవేత్త స్వామినాథన్ ప్రసంగం (ఫైల్‌ఫొటో)

కార్పొరేషన్ నిర్లక్ష్యం వల్లే...

సుమతి ఆత్మహత్యాయత్నం చిన్నారి మృతదేహంతో బంధువుల నిరసన

ప్రజాశక్తి- చిత్తూరుడెస్క్

కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వలేదంటూ కన్న బిడ్డతో సహా కొంగారెడ్డిపల్లికి చెందిన సుమతి మిద్దెపై నుండీ దూకి గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో చిన్నారి మృతి చెందగా తీవ్రగాయాలతో సుమతి చికిత్స పొందుతోంది. తల్లీబిడ్డ ఆత్మహత్య ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సుమతి సమీప బంధువులు శుక్రవారం చిన్నారి మృతదేహంతో నగర పాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సుమతి ఆత్మహతాక్యయత్నానికి

పాల్పడాల్సి వచ్చిదంటూ ఆందోళనకు దిగారు. నగర కమిషనర్ వచ్చి సమాధానం చెప్పాలంటూ నినాదాలు చేశారు. నగర పాలక సంస్థలో 10 నెలల క్రితం మృతి చెందిన మేస్త్రీ హరికి రెండో భార్య ఉందని, హరి తరపు బంధువులు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంవల్లే కారుణ్య నియామకం కింద ఉద్యోగం రాలేదని సుమతి బందువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హరికి రెండో పెళ్లే కాలేదన్నారు. చిన్నారి మృతదేహంతో గాంధీ విగ్రహం ఎదట ఆందోళనకు దిగిన సుమతి బందువులను పోలీసులు అడ్డుకొనే ప్రయత్నం చేశారు. వర్షం జోరుగా పడడంతో ఆందోళన విరమించారు.

ఆకలి లేని దేశాన్ని చూడాలన్నదే ఆకాంక్ష

2017 సైన్స్ కాంగ్రెస్‌లో స్వామినాథన్ పిలుపు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆకలిలేని భారతదేశాన్ని చూడాలన్నదే తన తపనంతా అని హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ పిలుపునిచ్చారు. గురువారం చెన్నయ్‌లోని తన నివాసంలో స్వామినాథన్ మృతిచెందిన సందర్భంగా 2017లో ఎస్వీ యూనివర్సిటీలో జరిగిన సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొన్న ఆయన ప్రసంగాన్ని 'ప్రజాశక్తి' గుర్తుచేసే ప్రయత్నం చేస్తోంది. అప్పటి ప్రసంగం ఆయన మాటల్లోనే.. ఐటి టెక్నాలజీ పేరుతో పాలకులు పరుగులు తీస్తున్నారు. ఇది సంపాదన తేవొచ్చేమో గాని ఆహారాన్ని తయారు చేయలేదు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయరంగంపైనే ఆధారపడి ఉంది. ఇప్పటివరకూ వ్యవసాయరంగంపైనే నిలదొక్కుకున్నాం. ఆహార కొరత భవిష్యత్‌లో


స్వామినాథన్‌కు అశ్రునివాళి

రాకుండా ప్రభుత్వాలు జాగ్రత్త పడాలి. ప్రతి ఒక్కరూ ఆకలిలేని సమాజాన్ని తీసుకురావాలి. ఆహార నిల్వలను సంవృద్ధిగా నిల్వ చేసుకోవాలి. ముఖ్యంగా భారతదేశంలో దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారు పౌష్టికాహార లోపంతో ఇప్పటికీ ఉన్నారు. నేను కొత్త వంగడాలను సృష్టించింది పేదల ఆర్థిక వ్యవస్థ బాగుండాలనే. అదే ఒరవడి ఇప్పటికీ చేస్తున్నాను. నేటి శాస్త్రవేత్తలు ఆ దిశగా పనిచేయాలి. ప్రభుత్వాలు వ్యవసాయ శాస్త్రవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కృత్రిమ విత్తనాల వల్ల ఈ దేశానికి నష్టం తప్ప లాభం ఉండదు. దేశీయ విత్తనాలను మన వాతావరణ పరిస్థితికి అనుగుణంగా వంగడాలతో పంటలు పండించాలి. పోషక విలువలు పెంచేలా ప్రభుత్వాలు కృషి చేయాలి. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి భారీఎత్తున ప్రోత్సాహకాన్ని అందించాలన్నారు.

స్వామినాథన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తూ...

ఎంఎస్ స్వామినాథన్‌కు నివాళి

ప్రజాశక్తి - క్యాంపస్

భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో శుక్రవారం నివాళి అర్పించారు. డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ పి.సుధాకర్, అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు డాక్టర్ పివి సత్యగోపాల్ సంతాపసభలో పాల్గొన్నారు. డీన్ పి.సుధాకర్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తుల వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు విశేష కృషి చేసి, దేశం ఆకలి తీర్చిన మహనీయుడు ఎంఎస్ స్వామినాథన్ అన్నారు. అధిక దిగుబడినిచ్చే వరి రకాలను అభివృద్ధి చేయడంలో స్వామినాథన్ కీలక పాత్ర పోషించారన్నారు. హరిత విప్లవ పితామహుడుగా ఎంఎస్ స్వామినాథన్‌తో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. ఆయన మరణం వ్యవసాయ రంగానికి తీరని లోటని అన్నారు. అసోసియేట్ డీన్ జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చెన్నయ్‌లో ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చి ఫౌండేషన్ ద్వారా వ్యవసాయంలో వరి, గోధుమ నూతన వంగడాల ఆవిష్కరణలో ఆయన చేసిన కృషిని వివరించారు. 2001, జనవరి 15న తిరుపతి వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన మిలీనియం లెక్చర్ కోసం ఆయన కళాశాలను సందర్శించారని, ఆయన ప్రసంగం ఎంతో స్పూర్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వంగడాల సృష్టికర్త : అబ్దుల్ సుభాన్

ప్రజాశక్తి - బంగారు పాళ్యం

నూతన వంగడాల సష్టికర్త స్వామినాథన్ అని ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ అన్నారు .శుక్రవారం మండలంలోని టేకు మంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామినాథన్ మృతికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ భారతదేశ హరితవిప్లవ పితామహుడు గా

బంగారుపాళ్యంలో...

పేరుగాంచిన ఎమ్ ఎస్ స్వామినాథన్ మృతి భారతదేశానికి తీరనిలోటని. వ్యవసాయ రంగంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి వ్యవసాయ అభివద్ధి కోసం పనిచేసిన శాస్త్రవేత్తని. వారి కషి ఫలితంగానే దేశం హరితవిప్లవాన్ని అమలుచేసుకొని ఆహారఉత్పత్తుల్ని పెంచుకోగలిగిందనీ అన్నారు. బంగాళా దుంపలు, గోధుమలు, వరి మొదలగు ఆహారపంటల్లో కొత్త వంగడాలు,రసాయన ఎరువుల వాడకం ద్వారా మనదేశం స్వయం సమద్ధి దిశగా పయనిస్తుందన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షంషేర్ ఖాన్, వేణురెడ్డి, వెంకటస్వామి, వెంకటరమణ, కేశవులు, జయప్రకాష, అన్నపూర్ణాదేవి, శుభలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యం

నేటి నుండీ జగనన్న సురక్ష

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్

నగరపాలక సంస్థ పరిధిలోని టెలిఫోన్ కాలనీ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. శుక్రవారం సాయంత్రం అర్బన్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టెలిఫోన్ కాలనీఅర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని తొమ్మిది వార్డుల్లో వాలంటీర్లు, వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించి టోకెన్లు పంపిణీ చేసినట్లు వివరించారు. టోకెన్లు పొందిన వారంతా వైద్య శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని వివరించారు. వైద్య శిబిరంలో ప్రధాన విభాగాలకు చెందిన 16 మంది వైద్యులు అందుబాటులో ఉంటారని, అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తారని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. అవకాశాన్ని

సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇదే తరహాలో నగరంలోని మిగిలిన అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లోనూ నిర్దేశించిన తేదీల్లో జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

ప్రతి ఇంటికీ చేరాలి : కలెక్టర్

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తూ ప్రతి వ్యక్తికీ, ప్రతి గడపకూ, ప్రతి గ్రామానికీ నాణ్యమైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని కలెక్టర్ ఎస్.షన్మోహన్ అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండియన్, ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ ఛైర్‌పర్సన్ శైలజారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఒ.ప్రభావతి, డిసిహెచ్ఎస్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ : ఎంఎల్ఎ

సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధే లక్ష్యంగా ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు అన్నారు. మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో వైద్య సిబ్బంది ప్రతి పౌరుడి ఇంటి వద్దనే సీనియర్ వైద్యులతో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, చికిత్స, మందులు అందజేయనున్నట్లు తెలిపారు.

జగనన్న సురక్షలో ఔట్‌సోర్సింగ్ విద్యార్థినులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తాము సైతం అంటూ చురుగ్గా అపోలో నర్సింగ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అపోలో మెడికల్ కాలేజ్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నటువంటి ఎ ఎన్ ఎం లు, ఆశా వర్కర్స్, వాలంటీర్స్ లతో పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వీరందరికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేంద్ర, డాక్టర్ జయంతి, డాక్టర్ కైలాష్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

చిత్తూరుఅర్బన్: చిత్తూరులో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని 'మన చిత్తూరు అభివృద్ధి వేదిక' నాయకులు శుక్రవారం కలెక్టరేట్‌లో డిఆర్ఒ రాజశేఖర్‌కు వినతి చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు అభివృద్ధి వేదిక కార్యదర్శి చైతన్య, అధ్యక్షుడు కేశవులు రెడ్డి , ఉపాధ్యక్షుడు కుమారవర్మ, న్యాయవాది అబ్దుల్ అజీజ్, కోశాధికారి అజంతుల్లా, రాజేంద్ర, ఉపకార్యదర్శి రమణారావు పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు : డిఎంహెచ్ఒ

చిత్తూరుఅర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి ఆధ్వర్యంలో "ప్రపంచ రేబిస్ దినోత్సవం" ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి దేవి మాట్లాడుతూ రేబిస్ రాకుండా శానిటేషన్ వర్కర్లకు ముందస్తుగా వ్యాక్సిన్ వేశామన్నారు. పెంపుడు జంతువుల నుంచి జాగ్రత్తగా ఉండాలన్నారు. రేబిస్ వ్యాధి ప్రాణాంతకమైనా, వ్యాక్సిన్ వేసుకుంటే ఎలాంటి భయం ఉండదన్నారు. గాయాన్ని సబ్బుతో బాగా కడిగి, ప్రవాహ నీటి వద్ద ఆ గాయాన్ని శుభ్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్, ఆర్ఎంఒ డాక్టర్ సంధ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, డాక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

రాబోవు ఎన్నికలకు సిద్ధం కావాలి : ఎస్‌పి

చిత్తూరు అర్బన్ : రానున్న ఎన్నికలకు పోలీసులు సిద్ధం కావాలని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటి నుండీ కసరత్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెలవారీ నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎర్రచందనం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణ నేరస్తుల పై ఉక్కు పాదం మోపి, పి.డి. యాక్ట్ ప్రయోగించంచనున్నట్లు చెప్పారు. ఇటీవల నలుగురు రౌడీ షీటర్లపై పి.డి.యాక్ట్ నమోదు చేయడంతో పాటు క్రికెట్ బెట్టింగ్ లపై దష్టి సారించాలన్నారు.

టిడిపి నిరసన దీక్షలు

చిత్తూరు అర్బన్ : యాదవ సంఘం ఆధ్వర్యంలో వినూత్నంగా అర్ధనగ్న ప్రదర్శన, నిరాహారదీక్ష నిర్వహించారు. బిసి సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, కోదండ యాదవ్, శ్రీధర్‌యాదవ్, అశోక్ ఆనంద్ యాదవ్, నాగరాజు యాదవ్, జ్యోతి యాదవ్ పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత, కాజూరు బాలాజీ, సప్తగిరి ప్రసాద్‌లు సంఘీభావం తెలిపారు.

పలమనేరులో... మండల అధ్యక్షులు నాగరాజురెడ్డి ఆధ్వర్యంలో జరావారిపల్లి పంచాయతీ పరిధిలో నిరసన ర్యాలీ చేపట్టారు. కాప్పల్లి గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని

ప్రారంభించారు. నాయకులు జగదీష్‌నాయుడు, సుబ్రమణ్యంపిళ్లై, అమర్నాథ్‌రెడ్డి, పాపిరెడ్డి పాల్గొన్నారు. **బంగారుపాళ్యంలో...** మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హేమచంద్రనాయుడు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టారు. అధికారం మొత్తం జగన్మోహన్‌రెడ్డికే కావాలన్న కుట్రతో అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. శుక్రవారం రాత్రి 170 గొల్లపల్లిలో క్యాండిల్ ర్యాలీ సర్పంచి ఆధ్వర్యంలో జరిగింది. సర్పంచి కోక ప్రకాష్‌నాయుడు, ఉప సర్పంచి లోకనాథంనాయుడు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో.. జీడీనెల్లూరు టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కెఎంపురం పంచాయతీ ఆది ఆంధ్రవాడ గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు. చిట్టిబాబునాయుడు, నాగేశ్వరరావు, చెంగల్రాయల్ యాదవ్ పాల్గొన్నారు. **గుడిపల్లిలో...** ప్రతి కార్యకర్త ఇంటిపై నల్లజెండా ఎగురవేయాలని మాజీ ఎంపిపి జిఎం రాజు అన్నారు. చంద్రబాబుకు అవినీతి మచ్చ అంటించి ఈ ప్రభుతవం తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తోందన్నారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు ప్రదానం

ఐరాల : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాణిపాకం నందు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యుగంధర్ మాట్లాడుతూ వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయాలని సూచించారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం సురేంద్రబాబు, ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, తులసీరామ్, సతీష్ కుమార్, కవిత పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ బహుమతిగా రితిక తొమ్మిదవ తరగతి 1000 రూపాయలు, ద్వితీయ బహుమతి లక్ష్మీ ప్రసన్న 750 రూపాయలు, తతీయ బహుమతి గీత 500, ప్రోత్సాహకంగా రూ.250 అందించారు.

రావణబ్రహ్మ వాహనంపై గణపయ్య

ప్రజాశక్తి - ఐరాల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రావణబ్రహ్మ వాహనంపై ఉత్సవమూర్తులైన సిద్ధి బుద్ధి వినాయక స్వామి వారు కానిపాక పురవీధులలో విహరిస్తూ భక్తులను అలరించారు. ఈ సందర్భంగా ఆలయ వరుస ఉత్సవ ఉభయదారులైన పుణ్య సముద్రం. లక్ష్మంబపురం. సంతపల్లి. ద్వారకాపురం .కురపపల్లి. ముద్దు రామాపురం. సిద్దంపల్లి. వంటి గ్రామాల వారు ఉదయదారులుగా వ్యవహరించారు ఈ మేరకు ఉదయం స్వామి వారి మూల విరాట్ కు వివిధ రకాల సుగంధ భరిత ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలు



పంచిపెట్టారు. రావణబ్రహ్మ వాహనంపై స్వామివారి ఉత్సవముత్తుల నుంచి కాణిపాక పురవీధులలో మంగళ వాయిద్యాలు నడుమ వివిధ స్వామి వారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి. ఆలయ ఈవో వెంకటేశు. ఈఈ వెంకటరమణ. ఏ ఈ ఓ లు. విద్యాసాగర్ రెడ్డి .ఎస్ వి కష్టారెడ్డి. రవీంద్రబాబు. హేమమాలిని. హరి మాధవరెడ్డి. సూపర్డెంట్ లు శ్రీధర్ బాబు. కోదండపాణి. టెంపుల్ ఇన్స్పెక్టర్. బాబు .సురేష్. స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి. లతోపాటు ఉత్సవ ఉభయదారులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు

ఆటో నగర్‌తో అభివృద్ధి : ఎంఎల్ఎ

గూడూరు టౌన్ : ఆటోనగర్ ఏర్పాటు వల్ల గూడూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని, పర్యావరణాన్ని కాలుష్యం చేసే పరిశ్రమలను పట్టణానికి దూరంగా తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు . శుక్రవారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్ సమీపంలో నూతన ఆటోనగర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే వరప్రసాద్ శంకుస్థాపన చేశారు . ఏ.పి ఐ.ఐ.సి అధికారులతో ఎమ్మెల్యే వరప్రసాద్ పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు పట్టణంలో జనాభా పెరిగిపోతూ ఉందని, ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. ఏపీఐఐసి అధికారులతో మాట్లాడి ఆటోనగర్ ఏర్పాటుకు 75 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ఉండే పలు వాహనాల రిపేరు దుకాణాలు, స్క్రాప్ అంగళ్ళు, అన్ని ఆటోనగర్కు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆటోనగర్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని అదేవిధంగా ఇక్కడి నుండి వరగలి క్రాస్ రోడ్ జాతీయ రహదారి వరకు బైపాస్ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి ,నాసిన నాగులు , పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు ,బత్తిని విజయ్ కుమార్ ,మురళి, అజీజ్ ,తదితరులు పాల్గొన్నారు .

శ్రీసిటీని సందర్శించిన ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

ప్రభుత్వపరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికి శ్రీసిటీ అభివృద్ధి స్థితిగతులను వివరించారు. అనంతరం పరిశ్రమల సిఇఒలు, ఉన్నతాధికారులతో డాక్టర్ యువరాజ్ సమావేశమయ్యారు. శ్రీసిటీ వేగవంతమైన అభివృద్ధి పట్ల డాక్టర్ యువరాజ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ పరిశ్రమను డాక్టర్ యువరాజ్ సందర్శించారు. తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రం జాయింట్ డైరెక్టర్ ఇ.ప్రతాప రెడ్డి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాగు, తాగునీటికే ప్రాజెక్టులు : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - సోమల

రైతులకు, ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకే ప్రాజెక్టులను మొదలుపెట్టామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఆర్ఒ ప్లాంటులు తొమ్మిది, అంగన్‌వాడీ భవనాలు ఐదు, షాదీమహల్ మూడు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్స్ మూడు, ఆర్‌బికెలు రెండు, ఓవర్ హెడ్ ట్యాంకులు రెండు, గ్రామ సచివాలయ భవనం ఒకటి, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ ఒకటి ప్రారంభించారు. కాఫీ విత్ క్లాప్‌మిత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రీన్ అంబాసిడర్స్‌ను సన్మానించి, వారికి యూనిఫాంతో పాటు చెప్పులు, ఆయిల్, సోపులు అందజేశారు. కందూరు బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండతో ఈ స్థాయిలో అభివృద్ధి సాధ్యమయ్యిందన్నారు. త్వరలోనే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరు అందిస్తామని, 1500 కోట్ల రూపాయలతో మూడు ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. చంద్రబాబు కుట్రపూరితంగా సుప్రీంకోర్టులో కేసు వేసి నిర్మాణాలు అడ్డుకున్నారన్నారు.

వాహనమిత్ర లబ్దిదారులకు లబ్ది : ఎంపి

చిత్తూరు డెస్క్: రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అర్హులైన నిరుపేదలకు ఆర్థిక సహాయం చేస్తున్నదని చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప పేర్కొన్నారు. 5వ విడత వై.యస్.ఆర్ వాహనమిత్ర ద్వారా స్వంత ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ ల డ్రైవర్లకు రూ.10 వేలు జమ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం విజయవాడ విద్యాదరపురం నుండి ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి కంప్యూటరులో బటన్ నొక్కి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంనకు జిల్లా సచివాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి చిత్తూరు ఎంపి తో పాటు జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,కలెక్టర్ ఎస్. షన్మోహన్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ అముద, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రా రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ శైలజా రెడ్డి, డిటిసి నిరంజన్ రెడ్డి, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్ పర్సన్ భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి మాట్లాడుతూ 5వ విడత వై.యస్.ఆర్ వాహన మిత్ర ద్వారా జిల్లాలోని 6,482 మంది ఆటో, ట్యాక్సీ యజమానులకు రూ.6,48,20,000 లు జమ చేశామన్నారు.

ఆటో డ్రైవర్లకు వాహన విత్ర మెగా చెక్కును అందజేస్తున్న ఎంపి రెడ్డెప్ప

ఘనంగా పౌర్ణమి వేడుకలు

చిత్తూరుఅర్బన్: చిత్తూరు రూరల్ మండలం చెరువు ముందర ఊరు గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ అడ్డగుట్ట వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా స్వామి వారికి ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నదానం నిర్వహించామని ఆలయ ధర్మకర్త మురగయ్య తెలిపారు.

చేతి వృత్తి శిక్షణలో పాల్గొన్న మహిళలు

మహిళలకు చేతి వృత్తిపై అవగాహన

ప్రజాశక్తి-పాలసముద్రం: సోమవారం పాలసముద్రం మండల కేంద్రం లో వెల్లిగుడి ఏ ఎడబ్ల్యులో కోయార్ బోర్డ్ ఆధ్వర్యంలో రూరల్ ఆక్షన్ సంస్థ ఆధ్వర్యంలో స్పిన్నింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాంను చేపట్టామని రూరల్ ఆక్షన్ సంస్థ కార్యదర్శి దిట్టిబాబు తెలిపారు. చేతివృత్తుల ద్వారా మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ ప్రోగ్రామ్ లో బ్యాంక్ లింకేజ్ వుంటుందని తెలిపారు.ఈ ప్రోగ్రామ్ 2 నెలలు వుంటుందన్నారు. శిక్షణ ట్రైనర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రామ్ లు ద్వారా అభివృద్ధి చెందాలని సత్యవతి తెలిపారు. నేటి రోజులలో పర్యావరణానికి మేలు చేసే విధంగా అనేక కార్యక్రమాలు వున్నాయని తెలిపారు. సింధూర్ సంస్థ రవి, క్రాస్ సంస్థ భూ పతి,రిటైర్డ్ స్కూల్ టీచర్ అర్జున్ , ట్రైనర్ ఎస్ లిల్లీ, రేఖ ,భార్గవి, జ్యోతి ,20 మంది ట్రైనర్లు, గ్రామస్తులు మునస్వామి, బాబు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను జయప్రదం చేయండి: ఎంపిడీవో

ప్రజాశక్తి -గంగవరం:గంగవరం మండలం దిన్నూరు ప్రాథమిక పాఠశాలలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్షను జయప్రదం చేయాలని ఎంపిడీవో మల్లికార్జునరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులతో పాటు స్థానిక సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తప్పక హాజరు కావాలని ముఖ్యంగా వాళ్ళ ఇంటర్వ్యూ ఈ పథకానికి సంబంధించిన కరపత్రాలను ప్రతి ఇంటికీ వెళ్లి ఆ కుటుంబానికి చెందిన పూర్తి వివరాలను సేకరించి సచివాలయం చేరవేయాలని ఆయన అన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యేకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -సోమల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటిం టి సర్వే కార్య క్రమం లో భాగంగా సదుం మండలం ఎర్రా తి వారి పల్లె గ్రామంలో తంబళ్లపల్లె శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది వాలంటీర్లు వెళ్లి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలను ఆన్లైన్ చేసి పూర్తిస్థాయిలో ఆరోగ్య సమాచారాన్ని పొందుపరు స్తామని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం సూచించిన పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్య కర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై దర్శనమిచ్చిన నారాయణుడు

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: వేపంజేరి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణుడు గరుడ వాహనంపై అధిరోహించగా పలువురు భక్తులు శుక్రవారం దర్శించుకున్నారు. పౌర్ణమి సందర్భంగా ఆలయం లో లక్ష్మీనారాయణులకు అర్చకులు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ కళ్యాణోత్సవం పూజలు నిర్వహించారు. ఆలయంలో శుక్రవారం రాత్రి గరుడ వాహనంపై నారాయణుని విగ్రహాన్ని అధిష్టించి భక్తులకు దర్శనం కలిపించారు. గరుడసేవ పూజలకు కల్యాణోత్సవం పూజలకు వివిధ ప్రాంతాల నుండి పలువురు భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటేశులు రెడ్డి , పలువురు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మండలంలో పలు పాఠశాలల్లో మేరా మట్టి మేరా దేశ్

ప్రజాశక్తి -సోమల: సోమల మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు కార్యక్రమాలను నిర్వహించారు. కందూరు, తుగడం వారి పల్లి, తమ్మి నాయుని పల్లి, సోమల పాఠశాలల్లో విద్యార్థులు ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం మట్టిని సేకరించి మట్టి పాత్రలో ఉంచారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు భారత దేశ ఔన్నత్యం సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.



ఎస్వీయూలో ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వీయూలో ఆధునికీకరణ చేసిన ఎంప్లాయ్ మెంట్ కార్యాలయాన్ని ఉపకులపతి ఆచార్య కె రాజారెడ్డి ఈ రోజు సాయంత్రం ప్రారంభంచారు. యస్వీయూలో ఎన్నో సంవత్సరాలుగా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం సమర్థవంతంగా పనిచేస్తూ, విశ్వవిద్యాలయంలో చదివిన ఎందరో ఉద్యోగార్థులకు అవకాశాలను చేరువ చేసిందని వారు అన్నారు. మారుతున్న సాంకేతికత దృష్టిలో వుంచుకుని , అత్యంత ఆధునికమైన కంప్యూటర్ సౌకర్యంతో పాటు, ప్రైవేటు , కాంట్రాక్టు ఉద్యోగావకాశాల సమాచారాన్ని కూడా ఈ కార్యాలయం అందిస్తుందని అన్నారు. కార్యాలయాన్ని సిద్ధం చేయడంలో చొరవచూపిన కార్యాలయ అధికారి శ్రీనివాసులు, కార్యాలయ ముఖ్య సలహాదారు ఆచార్య సురేంద్రనాథ్ రెడ్డి లను విసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్,ఆచార్యులు జయచంద్రారెడ్డి, కిశోర్, విజయభాస్కరరావు, ప్రయాగ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కోకో పోటీలకు బైరెడ్డిపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఆగస్టి పాఠశాలలో నియోజకవర్గస్థాయి గేమ్స్ కోకో పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఐదు మండలాలకు చెందిన కోకో క్రీడాకారులు 500 మంది పాల్గొన్నారు. ఈ పోటీలలో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఇందులో 14 సంవత్సరాల పురుషుల విభాగంలో మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముదరం దొడ్డి, 14 సంవత్సరాల మహిళల విభాగంలో మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాము గాని పల్లి ,రెండవ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాము గాని పల్లి, రెండవ బహుమతి ఏపీ ఆర్ ఎస్ కమ్మనపల్లి పాఠశాల వారు, 17 సంవత్సరాల పురుషుల విభాగంలో మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాము గాని పల్లి, రెండవ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పత్తికొండ, 17 సంవత్సరాల మహిళల విభాగంలో మొదటి బహుమతి ఏపీ ఆర్ ఎస్ కమ్మనపల్లి పాఠశాల వారు, రెండవ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోల మాసనపల్లి వీరు ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారు. వీరికి బైరెడ్డిపల్లి ఎంపీపీ మొగసాల రెడ్డప్ప బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి సాయి లీల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐదు మండలాల పీఈటీలు పాల్గొన్నారు. స్థానిక పీటీ రషీద్ అజిత్ ఆధ్వర్యంలో క్రీడలు విజయవంతంగా ముగిశాయి. కుప్పం ఎమ్మెల్సీ భరత్. కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్. కుప్పం నియోజకవర్గ పరిశీలకులు ఎంపీపీ మగసాల రెడ్డప్ప, కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి కోకో పోటీలలో గెలుపొందిన విద్యార్థులు

భవ్య శ్రీ కుటుంబానికి న్యాయం చేయండి

- మంత్రులను కలిసిన వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవల్ల రేవతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: చిత్తూరు జిల్లా పెనుమూరు వేణుగోపాల్ పురానికి చెందిన భవ్య శ్రీ ని నిర్దాక్షిణ్యంగా హత్య చేసిన దోషులను వెంటనే శిక్షించి భవ్య శ్రీ కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్పర్సన్ దేవల్ల రేవతి డిమాండ్ చేశారు. ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాలో పర్యటనలో భాగంగా తిరుపతికి వచ్చిన ఆమె మొదట మంత్రులు రోజా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణ స్వాములను కలిసి భవ్యశ్రీ కి జరిగిన అన్యాయాన్ని తెలిపారు. వెంటనే పోలీసులు దోషులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని వారికి విజ్ఞప్తి చేశారు. అనంతరం శ్రీ బాలాజీ వడ్డెర సంక్షేమ సంఘం కార్యాలయం వద్దకు ఈ సందర్భంగా ఆ సంఘం నగర అధ్యక్షులు డి బాలాజీ ఆమెను మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువా పుష్పక్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెరలు పడుతున్న కష్టాలు నష్టాలను ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రధానంగా నగర పరిధిలో వడ్డెర కుల అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. చిత్తూరు జిల్లాలో భవ్య శ్రీ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు శ్రీ బాలాజీ వడ్డెర సేవా సంఘం మద్దతు ఉంటుందన్నారు. నేడు చిత్తూరు కలెక్టరేట్లో జరగనున్న మహాధర్నాకు వడ్డెర సేవా సంఘం పూర్తి మద్దతు పలుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు రమణ మల్ల కుప్పం శేఖర్ కమిటీ ప్రధాన కార్యదర్శి చంద్రయ్య కోశాధికారి బండి సుబ్రహ్మణ్యం ఆర్గనైజింగ్ ప్రచార కార్యదర్శి రాజేష్ శివ కమిటీ సభ్యులు చంద్ర వెంకటాద్రి చందు జగన్నాథం ఢిల్లీ బాబు కోటకొండ చంద్ర ముని, తదితరులు పాల్గొన్నారు.

కంభం వారి పల్లె ప్రాజెక్టును సందర్శించిన జడ్‌పిటిసి

ప్రజాశక్తి -సోమల: సదుం మండలం కంభం వారి పల్లి ప్రాజెక్టును జడ్పిటిసి సోమశేఖరరెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టు కు వరద నీరు వచ్చి పూర్తిస్థాయిలో నిండుతోందని, జగనన్న పాలనలో సకాలంలో వర్షాలు కురిసి చెరువులు ప్రాజెక్టులు జలకలతో నిండి రైతులకు పంటలు పండించేందుకు సాగునీరు అందుతున్నాయన్నారు.

ప్రభుత్వ ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంఇవో

ప్రజాశక్తి- పలమనేరు: దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న ఉపకారణాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి లీలారాణి తెలిపారు. శుక్రవారం మండల భవిత కేంద్రంలో దివ్యాంగుల పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అనిల్ కుమార్ యుగంధర్ దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన ఉపకరణాలను ఎంపిక చేశారు. ఈ వైద్య శిబిరానికి 48 మంది దివ్యాంగ పిల్లలు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఎంపికైన దివ్యాంగులకు వీల్ చైర్స్ 16 ట్రై సైకిల్స్ ఒకటి,సీపీ చైర్స్ 1, వినికిడి యంత్రాలు 13,టి ఎల్ ఎం కిట్స్ 16 లు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జేఈఆర్పిలు, సి ఆర్ పి లు, ఎంఎస్ఐలు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-తిరుపతిటౌన్: తిరుపతి జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమీక్ష సమావేశం తిరుపతి పట్టణంలో దక్షిణ కోస్తా జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్ కుమార్, ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్సీలు మెరిగి మురళీధర్, పి.చంద్రశేఖర్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని పాపా నాయుడు పేట గ్రామపంచాయతీలో గల ఫస్ట్ వార్డ్‌లో వినాయక నిమజ్జన వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వెయ్యి మందికి పైగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్, పెద్దలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదరించండి: పులివర్తి నాని

ప్రజాశక్తి-పాకాల:రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించాలని, ఓటర్లు రాజకీయ ఉచ్చులో పడిపోకుండా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని టిడిపి చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు .పాకాల పట్టణ కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం పులివర్తి నాని విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మండలంలో అభివృద్ధి శూన్యమని, రాబోయే ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని అధికారంలోకి తీసుకొని వస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని అన్నారు. టిడిపి కార్యకర్తల పై అక్రమంగా కేసులు పెట్టి బెదిరిస్తున్నారని, అక్రమంగా టిడిపి కార్యకర్తల జోలికొస్తే పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామన్నారు. చంద్రగిరి నియోజక వర్గంలోని పోలీసులు అంతా వైసీపీ ప్రభు త్వానికి తొత్తులుగా పనిచేస్తున్నారని, ప్రజల ఆదరణతో రాబోయేది టిడిపి ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పైన ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో, రాష్ట్రంలో రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని అన్నారు. దీన్ని ప్రభుత్వ అధికారులు అందరూ దృష్టిలో ఉంచుకుని వైసిపి ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేయకుండా తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ను విమర్శించే స్థాయి హరిచంద్రా రెడ్డికి లేదు:వైసిపి

ప్రజాశక్తి- పిచ్చాటూరు: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను విమర్శించే స్థాయి వైసిపి మాజీ అధ్యక్షులు హరిచంద్రా రెడ్డికి లేదని వైసిపి మండల అధ్యక్షులు చలపతి రాజు అన్నారు. తిరుపతి జిల్లా సత్య వేడు నియోజకవర్గం లోని పిచ్చాటూరు మండలంలో విలేకరుల సమావేశంలో వైసిపి మండల అధ్యక్షుడు చలపతి రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. అనేక పత్రికల్లో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై, పార్టీ అధ్యక్షుడు మార్పుపై, ఎంపీటీసీ రెబెల్ అభ్యర్థి పై వచ్చిన కథనంపై స్పందించిన వైసీపీ నాయకులు మండల అధ్యక్షుల భనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆది మూలాన్ని విమర్శించే స్థాయి నీకు లేదంటూ వైసిపి మాజీ అధ్యక్షుడు కే హరిచంద్ర రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. పార్టీలో ఎప్పుడు చేరామని కాదని చేరిన తర్వాత పార్టీ కోసమో సంపూర్ణంగా కష్టపడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తనను వైసిపి అధిష్టానం పీకే కమిటీ అందించిన సమాచారం మేరకే మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించిందన్నారు. రాష్ట్ర పార్టీ అధిష్టానం తీసుకొన్న నిర్ణయానికి స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. పిచ్చాటూరు ఎంపిటీసీ ఓడిపోయిన రెబెల్ అభ్యర్థి భర్త సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించిన మొదటి రోజే వైసిపి జెండాను పట్టిన కార్యకర్తను ఆరోజు తన ప్రయాణం నా స్నేహితులతో కలిసి పార్టీలో చురుకుగా పాల్గొంటూ తన వంతు పార్టీ కోసం బలోపేతం కోసం నిరంతరం కష్టపడిన వాడినని, అటువంటి సమయంలో స్థానిక ఎన్నికలు ప్రకటించడంతో ఎంతో కాలంగా ఎదురుచూసిన తన ఆశయం ఫలిస్తుందని పిచ్చాటూరు సెగ్మెంట్ లో ఎంపిటీసీగా పోటీ చేయాలని భావించాననినా ఎంపిటిసి విషయమై మండల స్థాయి పార్టీ నాయకులతో చర్చించిన ఎవరు పట్టించక పోవడంతో పార్టీకి వ్యతిరేకంగా కాకుండా సొంతంగానే ఎంపీటీసీగా పోటీ చేసి ఓడిపోయానని తెలిపారు. అయినా నేను ఎప్పటికీ వైసిపి కార్యకర్తగా ఉంటానే గాని ద్రోహం అయితే చేయనన్నారు. తనపై నమ్మకంతో నామినేట్ పదవుల్లో అయిన మార్కెట్ యార్డ్ మెంరుగా గుర్తించి ఇచ్చారన్నారు. అంతేకానీ ఇక్కడ ఇటువంటి రాజకీయం జరగలేదు. వైసిపి ఎంపీపీ భర్త నాగభూషణం మోహన్ మాట్లాడుతూ తనను వైసిపికి మొట్టమొదటిగా ఆహ్వానించింది మాజీ వైసిపి అధ్యక్షుడు కే. హరిచంద్ర రెడ్డి అని ఆయన గత కొన్ని రోజుల్లో రకరకాలు సమస్యలు తలెత్తడంతో అతని నుంచి బయటికి వచ్చానని తెలిపారు. పత్రికలో వచ్చిన కథనాలు ప్రియతమ నేత కోనేటి ఆదిమూలంపై దుష్ప్రచారం చేయడం, నల్ల జెండాలతో తిరుగుబాటు చేయడం చాలా ఆవేదన అనిపిస్తుంది. స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం సహకారముతో మండల పార్టీ అధ్యక్షుడిగా, సింగల్ విండో అధ్యక్షుడుగా, సతీమణికి ఎంపీపీగా చేసుకున్నామన్నారు. పదవులు పొంది ఇలా దారుణంగా ఎమ్మెల్యే పై తిరుగుబాటు చేయడం అన్యాయమని ఖండించారు. రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ వెనుకబడిన సత్యవేడు నియోజకవర్గం వర్గానికి చెందిన ఎమ్మెల్యే ను విమర్శించే అర్హత ఉందా అని ఆత్మ పరిచయం చేసుకో, పిచ్చాటూరు మండలంలో అభివృద్ధి పనులను కోసం ఎమ్మెల్యే పనులు తెస్తుంటే వాటిని అడ్డుకోవడం సరికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయుడు, పార్టీ అధ్యక్షుడు చలపతి రాజు, ఎంపీటీసీలు రమేష్ రాజు, శోభన్ బాబు, పాల పద్మనాభం, తొప్పయ్య, వెంకటేశులు, సుబ్రహ్మణ్యం, బాబు, రమేశ్, నాగరాజు, చంద్రన్, శేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశానికి తరలిరండి..

- మండల స్థాయి ముఖ్యనేతలతో ఎమ్మెల్యే చెవిరెడ్డి

ప్రజాశక్తి -తిరుచానూరు: "చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో గ్రామ స్థాయి నుంచి వైసిపిని బలోపేతం చేయడానికి ఎన్నో రకాలుగా కష్టపడ్డాం.. రెండు పర్యాయాలు పార్టీ అభ్యర్థిగా గెలిపించినందుకు క్రుతజ్ఞతలు.. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రతి పల్లెలో ప్రగతి పనులు పరుగులు పెట్టించాను.. కులం, మతం, ప్రాంతం, పార్టీ అన్న తేడాలు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేశాము.. ఆరోగ్యంలోను, ఆపదలోను, పండుగలోను, విపత్తులోను అందరికీ అండగా నిలబడ్డాను.. ముఖ్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన సహకారంతోనే ఇదంతా చేయగలిగాను.. ప్రజలకు మంచి చేయాలనే తపనతో పార్టీ నాయకులు, కార్యకర్తలకు కొంత దూరమై ఉండవచ్చు.. అందుకే మనమంతా ఒక కుటుంబ సభ్యులుగా ఒక రోజంతా కలసి మెలసి సరదాగా గడపాలని నిర్ణయించుకున్నా.. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి మండలం వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అందరూ ఒక వేదికపైకి తీసుకురావాలనే ఆత్మీయ సమావేశంను ఏర్పాటు చేశాం. మండల స్థాయిలోని ప్రతి ఒక్క నాయకుడు ప్రతి గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలను వెంట తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నా...'అంటూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం రామానాయుడు కల్యాణ మండపంలో జరిగిన పార్టీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 7గంటల నుంచి రాత్రి 10గంటల వరకు చంద్రగిరి నియోజకవర్గంలోని వైసిపి క్యాడర్ మొత్తం రామానాయుడు కల్యాణ మండపంలో ఉండాలన్నారు. అందుకు తగిన రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం నుంచి రాత్రి వరకు రకరకాల వంటకాలతో భోజనం తయారు చేయించి విందు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టం చేయడానికి అనుసరించే వ్యూహాలపై చర్చించుకుని కష్ట, సుఖాలను పంచుకునేందుకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరారు. ఆరు మండలాల్లోని ఆయా డివిజన్ల పార్టీ అధ్యక్షులు ఏఏ గ్రామాలకు ఎన్ని బస్సులు కావాలి, ఎంత మంది వస్తారన్న వివరాలను ముందుగానే తెలియజేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గంలో 954కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, సంక్షేమం, సాహాయ కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున ప్రజలకు అందించామన్నారు. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ నేతలు, కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. చివరగా ఆత్మీయ సమావేశానికి వచ్చే వారందరికీ సాదరంగా ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే చెవిరెడ్డి గ్రామ స్థాయి కార్యకర్తలకు తన మాటగా చెప్పి ఆత్మీయ సమావేశంకు అందరినీ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల సీనియర్ నేతలు, డివిజన్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

జగనన్న నవరత్నాలే వైసిపికి శ్రీరామరక్ష: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- రేణిగుంట : రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైసిపికి శ్రీరామరక్ష అని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పాంచాలి నగరంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని పట్టణ వైసిపి నాయకులు బొబ్బూరు మల్లిరెడ్డి ఎమ్మెల్యేకు కిరీటంను అలంకరించి ఖడ్గమును అందజేసి ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపలో ప్రజలు ఎమ్మెల్యేకు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా చూసి సమస్యలున్నచోట పరిష్కరిస్తూ ఉత్సాహంతో ఎమ్మెల్యే కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం ప్రవేశపెట్టిన నవరత్నాలు వైసిపికి శ్రీరామరక్ష అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లేలా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటుచేసి జగనన్న చరిత్ర సృష్టించారని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి తమ ప్రధాన అజెండాగా జగనన్న పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాల దృష్టిలో ఉంచుకొని విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేసిన ఆరోగ్య ప్రదాత మన జగనన్న అని కొనియాడారు. ప్రతి ఇంటికి జగనన్న పెద్ద కొడుకుల ఉంటున్నాడని ప్రజలే స్వయంగా చెబుతుండడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకి మంచి చేసే నాయకుడు చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, వైకాపా మండలాధ్యక్షుడు గాజులమండ్యం సర్పంచ్ గంగారి రమేష్, పట్టణ సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రసూల్, వైస్ ఎంపీపీ సుజాత, వైసిపి సీనియర్ నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, ముస్లిం మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఇరానీ ఖాదర్, కుర్రకాలువ వేణు, ప్రకాష్, డాక్టర్ గౌరీ, ఎంపీటీసీ సుందర్ మూర్తి, గురవరాజు పల్లి రహీం, ఉప్పు రమణ బొబ్బూరు మల్లిరెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ సోలా మల్లికార్జునరెడ్డి, వార్డ్ నెంబర్ ఇన్నా నాథన్, మైనార్టీ నాయకుడు మస్తాన్, సింగిల్ విండో చైర్మన్ గణేష్ రెడ్డి,జాన్ బాబు, షాది మహల్ ఇన్చార్జ్ ఎలక్ట్రికల్ మాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

చంద్రమ్మ(ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి -కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామ సమీపంలోని పుత్తూరు చిత్తూరు జాతీయ రహదారిపై పడివేటమ్మ ఆలయం వద్ద ఈ నెల ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన పాఠకుల విదితమే. అయితే ఆ ప్రమాదంలో మృతి చెందిన కొల్లాగుంట దళితవాడకు రాజ(50) తో కలసి ద్విచక్రవాహనంలో చెందిన ప్రయాణించిన అదే గ్రామానికి చెందిన చంద్రమ్మ(45) కు తలకు, కాళ్లకు తీవ్రగాయాలు కావడంతో తిరుపతి ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ నాలుగు రోజుల క్రితం డిచ్చార్జి అయి ఇంటికి చేరుకున్నారు. అయితే గురువారం రాత్రి తలనొప్పి తీవ్రం కావడంతో తమిళనాడులో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించడంతో ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలికి ' ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ ఇద్దరికీ గాయాలు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు కు గాయాలైన సంఘటన మండలంలోని మహా సముద్రం టోల్గేట్ కో వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనంమేరకు.. ప్రకార మహాసముద్రానికి చెందిన మునిరత్నం మంగళపల్లికి చెందిన నాగేశ్వర్ టోల్గేట్ వద్ద ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలను ఢీకొంది. ఈ సంఘటనలో ఇరువురికి గాయాలు కాగా ప్రథమ చికిత్స అనంతరం మునిరత్నం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి తరలించారు. నాగేశ్వరరావును చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో తృటిలో తప్పిన ముప్పు

ప్రజాశక్తి - చిత్తూరు: చిత్తూరు జిల్లా బెంగళూరు తిరుపతి జాతీయ రహదారిలోని తవణంపల్లి మండలం పట్నం వద్ద జాతీయ రహదారిలో బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఆటోను తప్పించబోయి బ్రిడ్జి గోడను బస్సు ఢీకొంది. తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రైవేటు బస్సులో వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సులో ఉన్న వారందరూ తమిళనాడు కడలూరు జిల్లా తిట్టుకుడి గ్రామానికి ఎందిన వారు కాగా వారిలో నలుగురికి గాయాలయ్యాయి. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో ఎవరికి ప్రాణహాని కలగలేదు. దీంతో బస్సులో వున్న వారంతాఊపిరి పీల్చుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో టిఎన్‌టియుసి నాయకునికి గాయాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణానికి చెందిన చిత్తూరు పార్లమెంట్ టిఎన్‌టియుసి అధ్యక్షులు రావిళ్ళ మాధవ నాయుడు నగరి నియోజకవర్గంలో జరిగిన పుత్తూరు పట్టణ రిలే నిరాహార దీక్షకు వెళ్లి తిరిగి వస్తుండగా పుత్తూరు లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద కుక్క అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రమాదవశాత్తు కింద పడ్డారు. ఈప్రమాదంలో మోకాలు, ఎడమ చేయి వేళ్లు మోచేయి కి గాయాలు అయ్యాయి. స్థానికులు , టిడిపి నాయకులు వాళ అతనిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించి వారి ఇంటికి తీసుకెళ్లారు. ఆయన స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది

బైరెడ్డిపల్లి సబ్ స్టేషన్ కు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుకు శ్రీకారం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి లోని ట్రాన్స్ కో సబ్ స్టేషన్ కు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు పనులకు శుక్రవారం విద్యుత్ సిబ్బంది శ్రీకారం చుట్టారు. పలమనేరు నుండి పత్తికొండ ,పి.సి.గుంట, లక్కనపల్లి నుండి బైరెడ్డిపల్లి వరకు ఈ లైన్ ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతోంది. ఈ సందర్భంగా నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ లైన్ వల్ల నిరంతర విద్యుత్ సరఫరా కు దోహదపడుతోందని ట్రాన్స్ కో ఏఈ హేమచంద్రుడు పేర్కొన్నారు. శుక్రవారం విద్యుత్ లైన్ ల మరమ్మతులు నిర్వహించారు.

ఎస్వీయూలోని ఎకనోమెట్రిక్స్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుతో ఉపాధి అవకాశాలు

-విభాగాధిపతి డాక్టర్ వినోదిని

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని 2023–24 విద్యాసంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఏపీ పీజీ సెట్ 2023 లో ఉత్తీర్ణత సాధించిన అర్థశాస్త్రం, మాథమాటిక్స్, స్టాటిస్టిక్స్ విద్యార్థులు ప్రతిఒక్కరూ ఎకనోమెటిక్స్ (ఆర్థిక గణాంక శాస్త్రం)కోర్సు చేరేందుకు అర్హులు అన్నారు. ఎకనోమెట్రిక్స్ పూర్తిచేసిన వారికి ఉన్నతమైన అవకాశాలు ఉంటాయని విభాగాధిపతి ఆచార్య వినోదిని, డాక్టర్ సునీత, బిఓఎస్ చైర్మన్ పేర్కొన్నారు . ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏపీ పీజీ సెట్ 2023 లో ఆర్థిక శాస్త్రం, స్టాటిస్టిక్స్, మాథెమాటిక్స్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎకనోమెట్రిక్స్ విభాగంలోని అధ్యాపకులు అన్ని రకాల సదుపాయాలతో పాటు మంచి ఉన్నతమైన అవకాశాలు ఉంటాయని వెల్లడించారు. ఎస్వియూలోని ఎకనోమెట్రిక్స్ విభాగానికి ప్రత్యేకంగా గ్రంథాలయం వుంది. ఎకనోమెట్రిక్స్ విభాగ గ్రంథాలయంలో సుమారు 2000 బుక్స్ వున్నాయి. ఎకనోమెట్రిక్స్ కోర్సులో 30సీట్లు ఉంటాయన్నారు. విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతి గదులు డిజిటల్ తరగతి గదులు కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యంతోపాటు పోటీ పరీక్షలకు ప్రత్యేకమైన తరగతులు, సదస్సులు కూడా ఉంటాయన్నారు. ప్రధాన గ్రంథాలయంలో ఎకనోమెట్రిక్స్ విభాగానికి సుమారు 3000 బుక్స్‌వున్నాయని దేశవ్యాప్తంగా నిర్వహించే యు జి సి నెట్, రాష్ట్రస్థాయిలోనే స్లేట్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వుందన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PUTTUR
I.A.NO. 301/2023, I.A.NO. 302/2023, I.A.NO. 301/2023, O.S. No. 173 / 2017

BETWEEN :
Angeri Govinda Reddy ....Petitioner/Plaintiff
And
Angeri Doraswamy Reddy (Died) and others ...... Respondents / Defendants

NOTICES TO RESPONDENTS NO. 7

R7). A. Nirusha, D/o Late A. Doraswamy Reddy, Hindu, aged about 24 yeras, Residing at Yanamala Manda village, Allamadugu Post, Veduruluppam Mandal, Chittoor Dist.
..... Proposed Parties/Defendants No. 7

Please take notices that, the above case was filed by the Plaintiff as against you and some others for declaration and also, Consequential relief of permanent injunction in the above court and the same is posted on 04-10-2023. Hence you are here by directed to attend before the above court at about 10.30 A.M, either in person or through Advocate. Otherwise the above case will be decided an exparty. Hg. date. 04-10-2023

G. Raja Reddy, B.Com., L.L.B.,
P. Kumarvel, B.Com., L.L.B.,
Advocates Puttur.